వరంగల్
వార్త



సోమవారం 10, డిసెంబర్ 2001 12 పేజీలు

# వెలుగు పథకం 'రుద్రమదేవి'కి అందేలా కృషి : డి.ఆర్.డి.ఎ పి.డి

జనగ్రామ, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) : ప్రభుత్వం వెలుగు పథకం కింద బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టనుందని ఈ కార్యక్రమాన్ని రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘానికి అందేలా చర్యలు తీసుకుంటామని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థ, కాకతీయ గ్రామీణ బ్యాంక్ లింకేజీ ప్రొగ్రాం కింద మహిళలకు రూ.16,59000 వేల రూపాయలను 188 మందికి కె.జి.బి చైర్మన్ జగన్‌మొహన్, రుద్రమాదేవి సంస్థ చైర్మన్ చిర్ర సుగుణమ్మలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘానికి సొంత భవనం నిర్మించుకునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు ఎ.జి.ఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ రుద్రమాదేవి మహిళా సంఘం సభ్యులు అప్పు తీసుకుని తిరిగి సకాలంలో చెల్లించాలని అలాంటి సమయంలోనే బ్యాంక్‌లు తమ సంస్థలకు అప్పులివ్వడానికి ముందుకు వస్తాయని అన్నారు. ప్రతి సభ్యురాలు అప్పు, పొదుపులే కాకుండా చదువు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. సంతకం పెట్టడం నేర్చుకోగానే చదువుకున్నట్టు కాదని పుస్తకాలు రాయడం నేర్చుకోవాలని అలాంటప్పుడే తమ సంస్థ అభివృద్ధి చెందుతుందని సూచించారు. రుద్రమదేవి సంస్థ సభ్యురాలు, పసరమడ్ల గ్రామానికి చెందిన బిర్రు చండమ్మ మరణించినందుకు గాను డ్రాస్ కార్యక్రమంలో భాగంగా ఆమె కుటుంబానికి ఈ సందర్భంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా ఇన్స్‌రెన్స్ వారికి 284 పాడి గెదెల ఇన్సూరెన్స్ కింద రూ. 1,36,320ల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ నుండి గతంలో చనిపోయిన 5 పాడిగెదెలకు గాను రూ. 50 వేల ఇన్సురెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా డైరీ డెవలప్ మెంట్ డి.డి రామానుజాచార్యులు మాట్లాడుతూ విజయడైరి నుండి ఉత్పత్తులను కూడా రుద్రమదేవి సంస్థకు ఇప్పిస్తామని వారు ఒక సూపర్ బజారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణాకర్‌రాజు, మర్రి పాపిరెడ్డి, గోపాల్ రెడ్డి, డైరి మేనేజర్ రవింద్రబాబు, కె.జి.బి మేనేజర్ మహేందర్ రెడ్డి, అప్పారావు, సుంకరి యాదగిరి పాల్గొన్నారు.

ఆంధ్రభూమి
వరంగల్
శనివారం 17, నవంబర్ 2001 8 పేజీలు

# గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలి

## ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య

మ్యాన్‌షాప్

జనగామ, నవంబర్ 16: గ్రామీణప్రాంత మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం శంఖారావాన్ని పూరించిందని, ఇది మహిళలు విజయపథంలో పయనిస్తున్నారనే దానికి రాష్ట్రవ్యాప్తంగా పొదుపు ఉద్యమంతో ఖ్యాతిగడించడమేనని మాజీమంత్రి, జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య అన్నారు. పొదుపు ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబనను సాధించడంతోపాటు కుటుంబ అవసరాలకు తోడ్పాటు అందిస్తుందన్నారు. 48వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం(మ్యాక్స్ సొసైటీ) సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంఘం అధ్యక్షురాలు చిత్ర సుగుణ అధ్యక్షత వహించగా పొన్నాల లక్ష్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు సమిష్టి శక్తులుగా పొదుపు ఉద్యమాన్ని చేపట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా నిలదొక్కుకోగల్గుతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధిస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోనే రుద్రమదేవి మహిళా సంఘం పొదుపులో ప్రథమస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. జనగామ పాలశీతలీకరణ కేంద్రం చరిత్రలోనే పాల ఉత్పత్తి పెరుగడం మైలురాయిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. కరువుకాటకాలకు నిలయంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న జనగామ ప్రాంత రైతులకు పాల ఉత్పత్తి వరప్రదాయనిగా మారిందని ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య చెప్పారు. నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం రాష్ట్రంలోనే ఇతర మహిళా సంఘాలకు ఆదర్శంగా కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. కాకతీయ గ్రామీణబ్యాంక్ చైర్మన్ వి.జగన్మోహన్ మాట్లాడుతూ 21వ శతాబ్దం మొత్తం మహిళల విజయానికి చిహ్నంగా నిలవాలని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా వీరు అధిపత్యంలోను, అధికారంలోను ముందుండాలని అప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆయన చెప్పారు.

# వరంగల్ వార్త

సోమవారం 24, డిసెంబర్ 2001 | 12 పేజీలు




## వ్యవసాయంలో మహిళలది విశిష్ట పాత్ర

జనగామ టౌన్, డిసెంబర్ 23, (ప్రభాతవార్త) : దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ప్రా
త ప్రముఖమైందని, అలాంటి వ్యవసాయ అభివృద్ధిలో మహిళల పాత్ర విశిష్టమైందని జనగామ
వ్యవసాయ సంచాలకుడు స్థంబాద్రిరెడ్డి అన్నారు. ఆదివారం జనగామ మండలం పెంబర్తి గ్రా
మంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ము
ఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళలు వ్యవసాయ అనుబంధ పరిశ్రమ అయిన పాడి ప
రిశ్రమ అభివృద్ధికి కృషి చేసి ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. రానున్న రోజుల్లో వ్యవసా
యంలో అధిక దిగుబడులు సాధించేందుకు ప్రకృతి సిద్ధమైన ఎరువులనే వాడాల్సిన అవసరం
ఉందని అన్నారు. ఈ విషయం పై మహిళలకు అవగాహన కల్పించడానికి ప్రతి గ్రామంలో మహి
ళా మిత్ర క్లబ్‌లను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొదుపు
సంఘం కో ఆర్డినేటర్ సుంకరి యాదగిరి, కాకతీయ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఎం.మహేందర్
రెడ్డి, జిల్లా సబ్ రిజిస్టార్ బిక్షపతితోపాటు 350 మంది మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్యశిబిరం

న్యూస్‌లైన్

జనగామ, డిసెంబర్ 23: జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామంలో కాకతీయ మహిళా పొదుపు సంఘం నిర్వహణలో రుద్రమ మ్యాక్స్ సొసైటి మరియు జనగామ పాలశీతలీకరణ కేంద్రం సహకారంతో న్యూ ఇండియా అస్యూరెన్స్ కంపెనీ వారి ఆర్థికస హకారంతో ఆదివారం ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటుకు గ్రామ అధ్యక్షురాలు వెంకటలక్ష్మి అధ్యక్షత వహించగా, డాక్టర్ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ పాడిగేడెల ఎంపిక, పాడిగేడెలకు వచ్చే రోగాలు, ఎదల లక్షణాలు తెలుసుకొని సరియైన చికిత్స చేయాలన్ని, సరియైన మందులు వాడాలని పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించాలని ఆయన కోరారు.

వరంగల్

వార్త



శుక్రవారం 28, డిసెంబర్ 2001 — 12 పేజీలు


## పాడి అభివృద్ధితో కరవు నివారణ : పశుసంవర్ధక శాఖ ఎ.డి

బాంజీపేట (జనగామ), డిసెంబర్ 27 (ప్రభాతవార్త) : జనగామ డివిజన్ లాంటి కరవు ప్రాంతాలలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా కరవు నివారించవచ్చునని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు. ఆయన గురువారం రఘునాథపల్లి మండలంలోని బాంజీపేట గ్రామంలో రుద్రమాదేవి మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో పాల్గొని ప్రసంగించారు. పాడి పరిశ్రమ ద్వారా ఎలాంటి నష్టాలు లేవని పశుసంరక్షణ విషయంలో జాగ్రత్తలు వహించి యాజమాన్య పద్ధతులు సరిగ్గాపాటిస్తే మంచి లాభాలు పొందవచ్చునని ఆయన వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు లక్ష్మి నారాయణ, నవీన్ రెడ్డి, రుద్రమ దేవి సొసైటీ కో ఆర్డినేటర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

వరంగల్

శనివారం 17 నవంబరు 2001 ★ 12 పేజీలు





# కరవు ప్రాంతానికి కల్పతరవు రుద్రమదేవి పొదుపు సంఘం

జనగామటౌన్, నవంబరు 16 (న్యూస్‌టుడే):అనునిత్యం కరవుతో అల్లాడిపోతున్న జనగామ ప్రాంతానికి రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం కల్పతరువుగా విలసిల్లుతుందని జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య అన్నారు. 48వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పాలశీతలీకరణ సమావేశ హాలులో రుద్రమ మ్యాక్స్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగిది. ఈ సమావేశానికి ఆ సొసైటీ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ కరవు ప్రాంత గ్రామీణ మహిళల జీవితాలకు రుద్రమ మ్యాక్స్ సొసైటీ అభివృద్ధి దారి చూపుతూ వారికి తోడుగా నిలుస్తుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే సామాజిక, రాజకీయ, రంగాల్లో కూడా రాణించగలరన్నారు. అందుకే మహిళలు అక్షరాస్యులై ఆర్థిక స్వాతంత్ర్య కోసం పోరాడాలన్నారు. వీరవనిత రుద్రమదేవి జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యానికి సమర శంఖం పూరించాలన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ ఛైర్మెన్ వి.జగన్ మోహన్ మాట్లాడుతూ రుద్రమ మ్యాక్స్ సొసైటీ జిల్లాకే కాకుండా రాష్ట్రానికి ఆదర్శం కావాలన్నారు. బ్యాంకు ద్వార అందజేసే రుణాల్లో అధికంగా పాడి పరిశ్రమకే ప్రాముఖ్యం ఇస్తున్నట్లు తెలిపారు. పాడి పరిశ్రమతో పాటుగా మహిళలు కుటీర పరిశ్రమల్లో కూడ మక్కువ చూపాలని, అందుకు రుణాలు కూడ అందజేస్తామని హామీ ఇచ్చారు. రుద్రమ మ్యాక్స్ సొసైటీని మిగతా పొదుపు సంఘ సభ్యులు ఆదర్శంగా తీసుకుని తీసుకున్న రుణాన్ని సరైన సమయానికి చెల్లించి మరిన్ని సంఘాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం నాలుగు వందల మంది సభ్యులకు కె.జి.బి. జనగామ శాఖ ద్వారా రూ.37,51,000 చెక్కు రూపంలో సొసైటీ అధ్యక్షురాలు సుగుణమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం సత్యప్రసాద్, జిల్లా సహకార అధికారి కె.నర్సిం హాచారి, జనగామ ఆర్డీఓ ఎస్.మాణిక్‌రావు, ఎమ్మార్వో గోవిందరాజులు, పాల సమాఖ్య డిప్యూటీ డైరెక్టర్ రామానుజచార్య, మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ కరుణాకర్ రాజు, పాలశీతలీకరణ కేంద్ర మేనేజర్ ఎన్.రవీంద్రబాబు, పోతనసూపర్ బజార్ ఛైర్మన్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వీకర్ సెక్షన్ సొసైటీ అధ్యక్షులు జ్యోజి, రుద్రమ మ్యాక్స్ సొసైటీ కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, లక్ష్మణ్‌సేలు, జనగామ సబ్‌డివిజనల్ సహకారాధికారి పి.భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య

ఈనాడు
వరంగల్
శనివారం 8 డిసెంబరు 2001 ★ ★ 12 పేజీలు

## పాడిగేదెల కొనుగోలుకు చెక్కుల పంపిణీ నేడు

జనగామటౌన్, డిసెంబరు 7 (న్యూస్‌టుడే):జనగామ పాలశీతల కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు పాడిగేదెల కొనుగోలు కోసం చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు రుద్రమాదేవి మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం కో-ఆర్డినేటర్ సుంకరి యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కె.జి.బి. ఛైర్మెన్ వి.జగన్‌మోహన్ డి.ఆర్.డి.ఎ. పి.డి. చిరంజీవులు, నాబార్డు ఏ.జి.ఎం. సత్యప్రసాద్‌లు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. అలాగే రెండవ విడత పాడిగేదెల శిక్షణ శిబిరం కూడ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

ఈనాడు
వరంగల్
ఆదివారం 9 డిసెంబరు 2001 ★ ★ 16 పేజీలు

## పాడి పరిశ్రమతో ఆర్థికాభివృద్ధి సాధించండి

జనగామటౌన్, డిసెంబరు 8 (న్యూస్‌టుడే):జనగామ లాంటి కరవు ప్రాంతాల్లో పాడి పరిశ్రమను అభివృద్ధి చేస్తూ తమ కుటుంబాలనున ఆర్థికంగా మెరుగుపర్చుకోవాలని డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరక్టరు టి.చిరంజీవులు కోరారు. శనివారం జనగామ పాలశీతలీకరణ కేంద్రంలో జరిగిన సమావేశంలో కాకతీయ గ్రామీణ బ్యాంకు రుద్రమాదేవి మ్యాక్స్ సొసైటీ మహిళలకు పాడిగేదెల కొనుగోలు కోసం రుణాలను అందజేసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఆ సొసైటీ అధ్యక్షురాలు చిర్రు సుగుణమ్మ అధ్యక్షత వహించగా కె.జి.బి. ఛైర్మన్ జగన్‌మోహన్‌రావు రూ.16 లక్షల 59 వేల విలువ గల చెక్కును ఆమెకు అందజేశారు. 188 మంది మహిళలకు ఈ రుణ సౌకర్యం కల్పించినట్లు సూపర్ మార్కెట్ జనగామలో ఏర్పాటు చేస్తే విజయ డెయిరీ నుంచి ఉత్పత్తులను ఇప్పిం చేందుకు కృషి చేస్తానని డి.డి. రామానుజాచార్యులు హామీ ఇచ్చారు. పసరమడ్ల గ్రామానికి చెందిన ఒక సభ్యురాలు మృతి చెందగా ఆమె కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా అందజేశారు. ఈ సమావేశంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మర్రి పాపిరెడ్డి, బేస్ సంస్థ డైరక్టర్ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ డా॥ కరుణాకర్‌రాజు, పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ కె.రవీంద్రబాబు, కె.జి.బి. మేనేజర్ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్



వార్త

మంగళవారం 25, డిసెంబర్ 2001 | 12 పేజీలు


## రుణాలను సద్వినియోగం చేస్తే అభివృద్ధి

రైతులు పాడి గేదెలకోసం రుణాలను సద్వినియోగం చేసుకుని తిరిగి సకాలంలో చెల్లించినపుడే రుణాలిచ్చే సంస్థలు మనుగడ సాగిస్తాయని రుద్రమ దేవి పొదుపు సంఘం కో-ఆర్డినేటర్ యాదగిరి అన్నారు. మండలంలోని చౌదారం గ్రామంలో సోమవారం వసుంధర మహిళ పొదుపు సంఘం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు సుమారు లక్షా యాభైవేల రూపాయలు పొదుపు చేయగా తమ సంస్థ ద్వారా రూ.5 లక్షలను పాడిగేదెల కొనుగోలుకు రుణాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. జనగామ పశువైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. జనగామ పాలశీతల కేంద్రం మేనేజర్ రవీంద్రబాబు పశుపోషణ, పాల ఉత్పత్తి గురించి వివరించారు.

# భవదీయ ప్రజా 'ప్రభా'...



ఆపన్నుల ఆదరణకు ప్రజాదర్బార్

## లైఫ్ స్టైల్

■ న్యూస్‌టుడే-వరంగల్ ■

"ఓ శాఖ అధికారితో మాట్లాడేప్పుడు మిగిలిన వారు బయట వేచి ఉండడం ఎందుకు..? ఎవరొచ్చినా లోపలకు పంపించండి.. తమ శాఖలకు సంబంధించిన చర్చలు పూర్తి చేసుకున్న వారు వెళ్లిపోతారు.. కాన్ఫిడెన్షియల్‌గా చర్చలు జరపాల్సి వస్తే వాళ్లతో వేరేగా మాట్లాడి పంపిస్తా.. దాని వల్ల సమయం వృధా కాదు.." అని కె.ప్రభాకర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తన సిబ్బందికి చెప్పారు.. "మీరు పనిచేయండి.. సహకరిస్తాను.. ఏవో సాకులు చెప్పి తప్పించుకుంటే నాకిష్టం ఉండదు" అని ఒక అధికారి ముఖం మీద కుండబద్దలు కొట్టినట్లు చెప్పగల నిర్మొహమాటస్థుడు ఆయన.. ఐఏఎస్ సాధించి కలెక్టర్ కావాలనుకున్నాను.. అయ్యాను.. పది మందికి ఉపయోగపడే పనులు చేస్తాను.. ఒక రోజు చేసినా కలెక్టరే అంటారు.. మూడేళ్లు చేసినా కలెక్టరే అంటారు.. రాజీపడాల్సిన అవసరమేముంది" అని సంకోచం లేకుండా స్పష్టంగా చెప్పగల అధికారి.. సామాన్య ప్రజలకు కూడా సన్నిహితంగా మెలిగే ఈ కలెక్టర్ మారుమూల పల్లెలకు కూడా చురుగ్గా వెళ్లిపోతుండడం అక్కడి వారిని ఆశ్చర్యపరుస్తోంది. వారంలో ఒకరోజే విజిటర్స్‌ను, ఫిర్యాదుదారులను చూసే పద్ధతి వద్దని, ఎవరు వచ్చినా.. ఎప్పుడొచ్చినా కార్యాలయంలో అయినా, బంగ్లాలో అయినా ఫిర్యాదుదారులను కలుసుకుంటానని చెప్పి దాన్ని ఆచరిస్తున్నారు.. "వ్యవసాయ కుటుంబంలో పుట్టాను.. అయిదుగురు అన్నదమ్ములం.. మా నాన్న పెద్దగా చదువుకోకపోయినా మమ్మల్ని బాగా చదివించాలన్న కోరిక ఉండేది. మా చదువుల కోసమని చెప్పి కొద్ది రోజుల తరవాత కుటుంబాన్ని కడపకు మార్చేశారు. మాది కడప జిల్లాలోని రామన్నపల్లి గ్రామం. మా అమ్మమ్మ గారిది నాగిరెడ్డిపల్లె.. అమ్మ తరపు బంధువులంతా బాగా చదువుకున్నారు.. మా మేనమామలు బాగా చదువుకున్నారు.. వాళ్ల ప్రభావం మాపై కూడా పడింది.. పట్టుదలతో చదువుకున్నాం.. మమ్మల్ని చదివించి ప్రయోజకుల్ని చేయాలన్న విషయంలో అమ్మా నాన్న రాజీపడలేదు.." అని తన చిన్నతనం, విద్యాభ్యాసం గురించి వివరించారు. "నన్ను డాక్టర్ని చేయాలని మా నాన్నకు బాగా కోరిక ఉండేది.. మనం ఆయన కోరిక తీర్చలేకపోయాం.." అని నవ్వుతూ చెప్పారాయన. బీఎస్సీ పూర్తిచేసిన తరవాత ఎంఎస్సీ భోపాల్ యూనివర్శిటీలో చదివాను.. సివిల్స్‌కు సిద్ధమయ్యాను. ఐఏఎస్ గాని, ఐపీఎస్‌గాని కావాలన్న కోరికతో పట్టుదలతో (మిగతా 11వ పేజీలో)



సమస్యలపై స్వారీ నిత్యం సవాలే



శ్రీకృష్ణదేవరాయ గెటప్‌లో కాసింత కళాపోషణ



ఇద్దరు తనయల 'కలెక్టర్ గారి కుటుంబం'



# ఆంధ్రభూమి

## వరంగల్

శుక్రవారం 28, డిసెంబర్ 2001 — 8 పేజీలు


### పాడిపరిశ్రమాభివృద్ధికి మరింత కృషిచేయాలి

**మ్యాన్‌ఫ్లాష్**

రఘునాథపల్లి, డిసెంబర్ 27: రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ పాడిపరిశ్రమ సంస్థ అభివృద్ధికి అందిస్తున్న సహాయసహకారాన్ని సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సురేష్‌కుమార్ కోరారు. ఉదయశ్రీ పొదుపుసంస్థ అధ్యక్షురాలు టి. లక్ష్మి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పాడిపరిశ్రమ అభివృద్ధిచెందడం ద్వారా భావితరాల వారికి భవిష్యత్‌లో బతుకుబాట చూపుతదని అన్నారు. కో-ఆర్డినేటర్ యాదగిరి మాట్లాడుతూ మూడు నెలల్లో మహిళా చైతన్యం కొరకు త్వరలో జనగామలో మహిళా సూపర్ బజార్ ఏర్పాటుచేస్తామన్నీ, ప్రతి గ్రామంలోని ప్రతిఒక్కరూ సంఘంలో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు దాదాపు 70పాడి గేదెలకు ఉచిత మందుల ద్వారా పశువైద్యసదుపాయాన్ని కల్పించామని డాక్టర్ లక్ష్మినారాయణ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, డాక్టర్ లక్ష్మినారాయణ, నవీన్‌రెడ్డి, బానాజీపేట సర్పంచ్ గైని శ్రీనివాస్‌గౌడ్, పాలశీతలకేంద్రం సూపర్‌వైజర్ దయానందరెడ్డి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# క్షీరధారలతో ప్రగతి సాధించి...

అవకాశాలు అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండవు. అవసరార్థులు వాటిని సృష్టించుకోవాలి. సుదూరంగా ఉన్న వాటిని దగ్గరకు రప్పించుకోవాలి. సమష్టిగా కృషి చేస్తే అది ఆచరణ సాధ్యమే. అపును అదే విషయాన్ని అక్షరాలా రుజువుచేస్తూ అభివృద్ధి పథంలో సాగుతున్నారు బసాపురం మహిళలు.

స్వగ్రామంలోనే స్వయంగా పాల సంఘాన్ని స్థాపించి నిర్వహణ, సేకరణల పరంగా అనతికాలంలోనే రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించే స్థాయికి ఎదిగారిక్కడి వనితలు. కర్ణాటకలోని కోలారు జిల్లా, గౌరిబిదనూరు తాలూకా తొండేబావి పరిధిలో ఉంది బసాపురం. కేవలం ఆరువేల జనాభాగల ఈ గ్రామంలో కొద్దిమందికే వ్యవసాయ భూములుండగా మిగతా వారంతా కూలీలుగా బతుకులీడ్చేవారే. పంటకాలంలో పని-మిగిలిన సమయంలో శని అన్నట్లుండేది నాలుగేళ్ల క్రితం వరకు వారి జీవితం. అప్పట్లో గ్రామంలో కొందరికే పాడిపశువులుండేవి. వాటినుంచి సేకరించిన పాలను మూడు కిలోమీటర్ల [illegible]ంలోని కల్లినా[illegible]కన హల్లి మిల్క్ సొసైటీకి అందచేసి వారం వారం సొమ్ము తెచ్చుకునేవారు.



బసాపురం బాగోగులలో భాగస్వాములే ఈ మిల్క్ సొసైటీ మహిళలు

## ఫలించిన ప్రయత్నం

గ్రామంలో సేకరించే పాలను దూరంగా వేరే ఊళ్లోని సొసైటీకి చేరవేయటం కంటే స్వగ్రామంలోనే సంఘాన్ని ఏర్పాటు చేసుకుంటే వ్యయప్రయాసలు తప్పుతాయని, ఫలితం నేరుగా పొందవచ్చనే బసాపురం మహిళల ఆలోచన అక్కడ సొసైటీ రూపకల్పనకు బీజం వేసింది. ఈ యోచనకు శ్రీకారం చుట్టిన మమత, మల్లమ్మలు గ్రామంలోని మహిళలను సమావేశపరచి సమైక్యంగా సొసైటీ ఏర్పాటుతో ఒనగూరే లాభాలను వివరించారు. అందరి అంగీకారాన్ని తీసుకున్నారు. కోలారు మిల్క్ యూనియన్ డైరెక్టరు ఎస్. రమేశ్, ఎం.డి. జయప్రకాశ్ రెడ్డితో సంప్రదించి వారందరి సహకారంతో మిల్క్ సొసైటీ మంజూరుచేయించుకున్నారు. సమాచారాన్ని గ్రామ మహిళలకు తెలిపారు. దాంతో వారంతా సొసైటీకి అధ్యక్షురాలిగా మమతను, కార్యదర్శిగా మల్లమ్మను, డైరెక్టర్లుగా నంజమ్మ, సావిత్రమ్మ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వృధాగా పడున్న సత్రాన్ని శుభ్రపరచి తాత్కాలికంగా సొసైటీని అందులోనే ప్రారంభించారు. నిర్వహణ సామగ్రి, చక్రనిధి ఇతరత్రాలను మిల్క్ యూనియన్ నుంచి రుణం రూపేణా తీసుకున్నారు.

## పరస్పర సహకారం

బసాపురం సొసైటీలో పాలసేకరణ మొదట 100 నుంచి 150 లీటర్ల వరకూ ఉండేది. పాల ఉత్పత్తిని పెంచాలనే లక్ష్యంతో మమత, మల్లమ్మ లిద్దరూ తమ గ్రామ మహిళలు పాడిపశువులను పొందేలా పథకం రచించారు. తొండేబావిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్ బ్రాంచి మేనేజరును కలసి తమ గ్రామ మహిళలకు రుణాలివ్వాల్సిందిగా అభ్యర్థించారు. రుణగ్రహీతలకు తాము గ్యారంటీ ఇస్తామని, అవి కచ్చితంగా తిరిగి వసూలయేలా చేస్తామని వారు భరోసా ఇచ్చారు. అలా విడుదలైన రుణాలతో గ్రామమహిళలు పాడిపశువులను, గేదెలను పొందగలిగారు. వాటిని సక్రమంగా పోషిస్తూ పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచారు. సేకరించిన పాలను సొసైటీకి పోయటం ప్రారంభించారు. ఈ పాలను కోలారు మిల్క్ యూనియన్ ఏరోజుకారోజే చిల్లింగ్ సెంటరులో చల్లబరచి బెంగుళూరు తదితర ప్రాంతాలకు తరలించేది. ప్రతి వారం కోలారు యూనియన్ పంపే సొమ్మును ఉత్పత్తిదారులకు సక్రమంగా అందచేస్తూ, మిగతా మొత్తంలో కొంత భాగాన్ని రుణాల కింద బ్యాంకుకు చెల్లించేవారు సొసైటీ నిర్వాహకులు. మిగిలినదాన్ని సంఘం పేరిట అక్కడే జమ చేసేవారు. పాల ఉత్పత్తిదారుల పశువులకు లాభనష్టాల ప్రమేయం లేకుండా దాణా సమకూర్చటం, గడ్డి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయటం, వైద్యవసతులు కల్పించటం తదితరాల ద్వారా బసాపురం సొసైటీ అక్కడి మహిళల ఆదరణ చూరగొంది. వారి పోషణలో ఉన్న పాడిపశువుల నుంచి పాల ఉత్పత్తీ 650 లీటర్లకు పెరిగింది. మొదటి సంవత్సరం ముగిసేసరికి సొసైటీకి రూ. 3 లక్షల ఆదాయమూ సమకూరింది. దీనిలో కొంత సొమ్ము ఉత్పత్తిదారులకు బోనస్‌గా పంచారు. సంఘం సాధించిన ఈ ప్రగతిని గుర్తించి కోలారు యూనియన్, దాన్ని 'స్టెప్' పథకంలో చేర్చి లక్ష రూపాయల విలువైన వస్తుసామగ్రిని ఉచితంగా అందజేసింది. సొసైటీ ఏర్పాటై మూడేళ్ళు ముగిసేనాటికి పాల ఉత్పత్తి, సేకరణ రోజుకు 950 లీటర్లకు చేరింది. దాంతో కోలారు యూనియన్- సొసైటీ అధ్యక్షురాలు మమతను, తన సొంత ఖర్చుతో గుజరాత్‌కు పంపి పాడి పరిశ్రమలో ప్రత్యేక శిక్షణ ఇప్పించింది.



ఎం.ఎల్.ఏ. శివశంకరరెడ్డి నుంచి బహుమతిని స్వీకరిస్తూ మమత, మల్లమ్మ

## 'పొదుపు'తో మరింత ప్రగతి

గుజరాత్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన మమత స్వగ్రామం తిరిగొచ్చాక పాలసంఘం పరిధిలోనే 'సెల్ఫ్ హెల్ప్' గ్రూపును ఏర్పాటుచేసి పొదుపును ప్రోత్సహించారు. నెలనెలా ఒక్కొక్కరి నుంచి రూ. 100 వంతున సేకరించి, అవసరార్థులకు అందజేస్తూ సులభ వాయిదాల ద్వారా వారు తిరిగి చెల్లించేలా చేస్తూ వారు మరింత అభివృద్ధి సాధించేలా కృషి జరుపుతున్నారు. నిర్వహణ, పాలసేకరణలో ఇలాంటి ప్రగతికి మూల స్తంభంలా నిలిచిన బసాపురం సొసైటీ జిల్లాలోనే కాక రాష్ట్రస్థాయిలోను మొదటి బహుమతి సాధించటం విశేషం. జిల్లా స్థాయి బహుమతిని సంఘ అధ్యక్షకార్యదర్శులు మమత, మల్లమ్మలు స్థానిక ఎం.ఎల్.ఏ. శివశంకరరెడ్డినుంచి ఇప్పటికే స్వీకరించారు. కాగా రాష్ట్రస్థాయి బహుమతి ఇంకా అందుకోవలసివుంది. అంతేకాదు సొసైటీ అధ్యక్షురాలు మమతను కోలారు మిల్క్ యూనియన్ ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికచేయటం గమనార్హం. ఊరందరిని పాడిపరిశ్రమలో భాగస్తులను చేసి, ఉపాధి కల్పించి, కరవును గ్రామ సరిహద్దులకావలే ఉంచగలిగిన పాలసంఘం మహిళలు ప్రశంసార్హులే కదా!

– కె.రామాంజనేయులు

న్యూస్‌టుడే, గౌరిబిదనూరు

(కర్ణాటక)

ఆంధ్రభూమి
వరంగల్
గురువారం 20, డిసెంబర్ 2001 8 పేజీలు

## సిద్ధెంకిలో ఉచిత పశువైద్య శిబిరం

న్యూస్‌లైన్

జనగామ, డిసెంబర్ 19: జనగామ మండలం సిద్ధెంకి గ్రామంలో బుధవారం రుద్రమదేవి మహిళా పొదుపుసంఘం ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం కో-ఆర్డినేటర్ సుంకరి యాదగిరి, జనగామ వెటర్నరీ వైద్యులు రవీందర్ పాల్గొన్నారు. ఈ శిబిరంలో సుమారు 70గేదెలకు, ఆవులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవీందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను చుట్టుప్రక్కల ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అప్పారావు, సంఘం అధ్యక్షులు, గ్రామసర్పంచ్, పాలకవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
గురువారం 20 డిసెంబరు 2001 ★ 12 పేజీలు

## 60 ఆవులు, బర్రెలకు వైద్య పరీక్షలు

జనగామటౌన్, డిసెంబరు 19 (న్యూస్ టుడే): జనగామ మండలం సిద్దెంకి గ్రామంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో 60 ఆవులు, బర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనగామ పశువైద్యాధికారి డాక్టర్ టి.రవిందర్, పొదుపు సంఘం

28/11/01

# గ్రామీణ మహిళలు స్వయంపోషకత్వంతో దేశ పురోభివృద్ధి సుగమం : పొన్నాల

(అగ్రగామి ప్రతినిధి)

గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థిక స్వావలంబనను, స్వయం పోషకతను సాధించినపుడే దేశాభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని అందుకోసం మహిళలు పోరాడాలని జనగామ శాసనసభ్యుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ రుద్రమదేవి పరస్పర సహకార మహిళ పొదుపు సంఘానికి కాకతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు లింకేజీలో భాగంగా ఇటీవల రుణాన్ని అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ ప్రాంతంలోని 8 స్వచ్ఛంద సంఘాలు, సంస్థలు రూ॥ 5 కోట్ల మూల నిధిని సమీకరించుకుని సహకార రంగంలో అగ్రస్థానంలో ఉండటం అభినందనీయమన్నారు. నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ఏరులా వచ్చే రుణాలను తీసుకుని అభివృద్ధి చెంది తమ బిడ్డలను కట్న కానుకలతో అత్తారింటికి సాగనంపిన చందంగా రుణాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కోరారు. కాకతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు నూతన ఛైర్మన్ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ రుద్రమదేవి మహిళాసంఘం మరెన్నో విజయాలు

(మిగిలాది రెండవ పేజీలో...)

# వరంగల్ వార్త



శనివారం 17, నవంబర్ 2001 | 12 పేజీలు




రుద్రమదేవి మహిళా పొదుపుసంఘం సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పొన్నాల

## గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యానికై పోరాడాలి : పొన్నాల

జనగామ టౌన్,నవంబర్ 16 (ప్రభాతవార్త) : గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థిక స్వావలంబనను, స్వయంపోషకతను సాధించినపుడే దేశాభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని అందుకోసం మహిళలు పోరాడాలని జనగామ శాసనసభ్యుడు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ రుద్రమదేవి పరస్పర సహకార మహిళ పొదుపు సంఘానికి కాకతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు లింకేజీలో భాగంగా శుక్రవారం రుణాన్ని అందజేసే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంఘం అధ్యక్షురాలు చిత్ర సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ ప్రాంతంలోని 8 స్వచ్ఛంద సంఘాలు, సంస్థలు రూ.5 కోట్ల మూల నిధిని సమీకరించుకుని సహకార రంగంలో అగ్రస్థానంలో ఉండటం అభినందనీయమన్నారు. నాబార్డ్ ఎజిఎం సత్య ప్రసాద్ మాట్లాడుతూ మహిళాసంఘాల సభ్యులు ఏరులా వచ్చే రుణాలను తీసుకుని అభివృద్ధి చెంది తమ బిడ్డలను కట్న కానుకలతో అత్తారింటికి సాగనంపిన చందంగా రుణాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కోరారు. కాకతీయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు నూతన ఛైర్మన్ జగన్మోహన్‌రావు మాట్లాడుతూ రుద్రమ దేవి మహిళాసంఘం మరెన్నో విజయాలు సాధించి దేశంలో అగ్రగామిగా నిలవాలని కోరారు. తమ బ్యాంకు రెండు విడతలుగా కోటి రూపాయలు అందించగా సంఘం సద్వినియోగం చేసుకోవడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 417 మంది సభ్యులకు మంజూరైన రూ.37.51 లక్షలకుగాను 26 లక్షల రూపాయలను 288 మందికి చెక్కుల రూపేణా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్‌డిఓ మాణిక్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ కరుణాకర్‌రాజు, జిల్లా సహకార అధికారి నర్సింహాచారి, సబ్-డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి బిక్షపతి, కెజిబి మేనేజర్ మహేందర్‌రెడ్డి, బలహీన వర్గాల అభివృద్ధి సేవాసంఘం ఛైర్మన్ పి.జోజి పాల్గొన్నారు.

ఆంధ్రభూమి

వరంగల్

శనివారం 17, నవంబర్ 2001

# గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించాలి

## ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య

న్యూస్‌ఫ్లాష్

జనగామ, నవంబర్ 16: గ్రామీణప్రాంత మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేందుకు రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం శంఖారావాన్ని పూరించిందని, ఇది మహిళలు విజయపథకంలో పయనిస్తున్నారనే దానికి రాష్ట్రవ్యాప్తంగా పొదుపు ఉద్యమంలో ఖ్యాతిగడించడమేనని మాజీమంత్రి, జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య అన్నారు. పొదుపు ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబనలు సాధించడంతోపాటు కుటుంబ అవసరాలకు తోడ్పాటు అందిస్తుందన్నారు. 48వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం(మ్యాక్స్ సొసైటీ) సభ్యులకు రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. సంఘం అధ్యక్షురాలు చిర్ర సుగుణ అధ్యక్షత వహించగా పొన్నాల లక్ష్మయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ మహిళలు సమిష్టి శక్తులుగా పొదుపు ఉద్యమాన్ని చేపట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా నిలదొక్కుకోగల్గుతారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధిస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోనే రుద్రమదేవి మహిళా సంఘం పొదుపులో ప్రధమస్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు. జనగామ పాలశీతలీకరణ కేంద్రం చరిత్రలోనే పాల ఉత్పత్తి పెరుగడం మైలురాయిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. కరువుకాటకాలకు నిలయంగా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న జనగామ ప్రాంత రైతులకు పాల ఉత్పత్తి వరప్రదాయనిగా మారిందని ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య చెప్పారు. నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం రాష్ట్రంలోనే ఇతర మహిళా సంఘాలకు ఆదర్శంగా కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. కాకతీయ గ్రామీణబ్యాంక్ చైర్మన్ వి.జగన్మోహన్ మాట్లాడుతూ 21వ శతాబ్దం మొత్తం మహిళల విజయానికి చిహ్నంగా నిలవాలని, అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా వీరు అధిపత్యంలోను, అధికారంలోను ముందుండాలని అప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని ఆయన చెప్పారు.

# ఈనాడు
# వరంగల్




## కరవు ప్రాంతానికి కల్పతరవు రుద్రమదేవి పొదుపు సంఘం

జనగామటౌన్, నవంబరు 16 (న్యూస్‌టుడే):అనునిత్యం కరవుతో అల్లాడిపోతున్న జనగామ ప్రాంతానికి రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం కల్పతరువుగా విలసిల్లుతుందని జనగామ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య అన్నారు. 48వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పాలశీతలీకరణ సమావేశ హాలులో రుద్రమ మ్యాక్స్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగిది. ఈ సమావేశానికి ఆ సొసైటీ అధ్యక్షురాలు చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ కరవు ప్రాంత గ్రామీణ మహిళల జీవితాలకు రుద్రమ మ్యాక్స్ సొసైటీ అభివృద్ధి దారి చూపుతూ వారికి తోడుగా నిలుస్తుందన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే సామాజిక, రాజకీయ, రంగాల్లో కూడా రాణించగలరన్నారు. అందుకే మహిళలు అక్షరాస్యులై ఆర్థిక స్వాతంత్ర్య కోసం పోరాడాలన్నారు. వీరవనిత రుద్రమదేవి జీవిత చరిత్రను స్ఫూర్తిగా తీసుకుని గ్రామీణ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యానికి సమర శంఖం పూరించాలన్నారు. కాకతీయ గ్రామీణ బ్యాంక్ చైర్మెన్ వి.జ[illegible] మోహన్ మాట్లాడుతూ రుద్రమ మ్యాక్స్ సొసైటీ జిల్లాకే కాకుండా రాష్ట్రానికి ఆదర్శం కావాలన్నారు. బ్యాంకు ద్వార అందజేసే రుణాల్లో అధికంగా పాడి పరిశ్రమకే ప్రాముఖ్యం ఇస్తున్నట్లు తెలిపారు. పాడి పరిశ్రమతో పాటుగా మహిళలు కుటీర పరిశ్రమల్లో కూడ మక్కువ చూపాలని,



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య

అందుకు రుణాలు కూడ అందజేస్తామని హామీ ఇచ్చారు. రుద్రమ మ్యాక్స్ సొసైటీని మిగతా పొదుపు సంఘ సభ్యులు ఆదర్శంగా తీసుకుని తీసుకున్న రుణాన్ని సరైన సమయానికి చెల్లించి మరిన్ని సంఘాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అనంతరం నాలుగు వందల మంది సభ్యులకు కె.జి.బి. జనగామ శాఖ ద్వారా రూ.37,51,000 చెక్కు రూపంలో సొసైటీ అధ్యక్షురాలు సుగుణమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఎజిఎం సత్యప్రసాద్, జిల్లా సహకార అధికారి కె.నర్సిం[illegible]హచారి, జనగామ ఆర్డీఓ ఎస్.మాణిక్‌రావు, ఎమ్మార్వో గోవిందరాజులు, పాల సమాఖ్య డిప్యూటీ డైరెక్టర్ రామానుజచార్య, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ కరుణాకర్ రాజు, పాలశీతలీకరణ కేంద్ర మేనేజర్ ఎన్.రవీంద్రబాబు, పోతనసూపర్ బజార్ చైర్మన్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, వీకర్ సెక్షన్ సొసైటీ అధ్యక్షులు జోజి, రుద్రమ మ్యాక్స్ సొసైటీ కోఆర్డినేటర్లు సుంకరి యాదగిరి, లక్ష్మన్‌లు, జనగామ సబ్‌డివిజనల్ సహకారాధికారి పి.భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

18/08/2001

# మహిళల స్వయం సమృద్ధికి కృషి

## 'న్యూస్‌టుడే'తో డీఆర్‌డీఏ పీడీ చిరంజీవులు

చేర్యాల, ఆగస్టు 17 (న్యూస్‌టుడే): జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా స్వయం సహాయక బృందాల మహిళలకు ఆదాయ వనరులు సమీకరించుకునే పథకాలపై శిక్షణ ఏర్పాటు చేయనున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు తెలిపారు. పంచాయతీ ఎన్నికల పర్యవేక్షకాధికారిగా చేర్యాలకు వచ్చిన సందర్భంగా ఆయన ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డీఆర్‌డీఏ డ్వాక్రా గ్రూపుల మహిళల కోసం చేపట్టబోయే కార్యక్రమాల గురించి 'న్యూస్‌టుడే'కు వివరించారు. ప్రస్తుత సంవత్సరంలో 25 మండల కేంద్రాలలో డ్వాక్రా గ్రూపుల ఆధ్వర్యంలో సూపర్ బజార్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 26న అన్ని మండలాల డ్వాక్రా గ్రూపులకు శిక్షణ ఏర్పాటు చేసి, వీటిలో సమర్థమైన గ్రూపులను గుర్తించి 25 మండల కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలనుకొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రముఖ సంస్థల నుంచి హోల్‌సేల్ డీలర్లుగా ఆయా సూపర్‌బజార్లకు డీలర్‌షిప్ ఇప్పిస్తామని తెలిపారు. మార్కెటింగ్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్(మార్ట్) ద్వారా సూపర్‌బజార్లతో అమ్మకాలు చేపట్టేందుకు శిక్షణ ఇప్పించనున్నట్లు వివరించారు. జిల్లాలో ఆదర్శవంతంగా నడుస్తున్న రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం ద్వారా దుస్తుల తయారీ చేపట్టాలనుకుంటున్నట్లు తెలిపారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ద్వారా రుద్రమదేవి సంఘ మహిళలకు శిక్షణ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. 45 లక్షల రూపాయల ఖర్చయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా పంజాబీ, షల్వార్ కమీజ్ వంటి రెడీమేడ్ దుస్తులను తయారు చేయించాలనుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాలో అన్ని మహిళా సంఘాలకు శిక్షణ ఇప్పించేందుకు 90 మంది జిల్లా రిసోర్సు పర్సన్లను 30 మందిని ఒక్కో బృందం చొప్పున అన్ని మండలాలకు పంపించనున్నట్లు తెలిపారు. గ్రామంలోని సంఘాలన్నింటిని సమావేశపరచి ఒక్కో గ్రామానికి ఒక్కో గ్రామదీపికను ఎంపిక చేసి ఆ గ్రామదీపికలకు 5 రోజుల పాటు సంస్కృతీ విహార్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలోని 18 మండలాల గ్రామదీపికలకు 20 అంశాలపై శిక్షణ ఇప్పించామని పేర్కొన్నారు. మిగతా 32 మండలాల గ్రామదీపికలకు సెప్టెంబరు 13 లోగా శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. విజయదీపిక పేరుతో పాల ప్యాకెట్లను స్వయం సహాయక బృందాల ద్వారా అమ్మించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్ద మొత్తంలో (హోల్‌సేల్‌గా) 11 రూపాయలకొక లీటరు చొప్పున పాల ప్యాకెట్లను తీసుకుని 13 రూపాయలకొక ప్యాకెట్ చొప్పున సంఘాల ద్వారా అమ్మించేందుకు 60 మంది మహిళలకు ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ సమాఖ్య ద్వారా శిక్షణ ఇప్పించామన్నారు. ఒక్కో గ్రూపునకు 40 వేల రూపాయలు సమకూర్చి రిఫ్రిజిరేటర్, బల్క్ కూలర్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. 7500 రూపాయలను ఆయా సంఘాలు మార్జిన్ మనీగా సమకూర్చుకొని ఉండగా, 7500 రూపాయలు సబ్సిడీగా ఇప్పిస్తామన్నారు. స్వయం సహాయం బృందాల చైతన్యం వల్లనే జిల్లాలో అక్షరాస్యత, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు పెరిగాయన్నారు. డ్వాక్రా గ్రూపుల కుటుంబాలలోని 94 శాతం మంది పిల్లలు పాఠశాలలకు వెళ్తున్నారని 99 శాతం మంది పిల్లలకు ఇమ్యూనైజేషన్ చేయిస్తున్నారన్నారు. మహిళా సంఘాలను చైతన్యం చేయడం ద్వారా ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించే విధానం తగ్గిందన్నారు. వినియోగ అవసరాలు, ఉత్పత్తి అవసరాలను తీర్చుకునేందుకు స్వయం సహాయక బృందాలకు ప్రోత్సహిస్తున్నామన్నారు. హన్మకొండలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డ్వాక్రా మార్కెటింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని, ఇందుకోసం స్థల పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు.

ఈనాడు వరంగల్




# మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చుకోవాలి

జనగామటౌన్, జూన్ 26 (న్యూస్‌టుడే): మహిళలు పొదుపుతో పాటు అక్షరాస్యత సాధించి, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలని కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం రుద్రమదేవి మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం ద్వితీయ వార్షిక మహాసభ ఇక్కడ జరగగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సంఘ ఛైర్మన్ చిర్ర సుగుణమ్మ అధ్యక్షత వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ మహిళా పొదుపు సంఘం క్రమశిక్షణతో పనిచేస్తుందో ఆ సంఘం స్వల్ప కాలంలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అయిదేళ్లు నిండిన ప్రతి పిల్లవాడిని పాఠశాలలో చేర్పించాలన్నారు. గ్రామాల్లో ఎదురయ్యే చిన్న చిన్న సమస్యలను మహిళలు సంఘటితంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం జనగామ శాసనసభ్యుడు పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులు ఏర్పడక ముందే ఈ పొదుపు సంఘం ప్రారంభించారని ఐనప్పటికీ ప్రభుత్వ

**కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి**

పొదుపు సంఘాలకు వర్తించే సౌకర్యాలేమి వర్తింపజేయకపోవడం పట్ల విచారం తెలిపారు. ఈ మహిళా పొదుపు సంఘ సభ్యులందరికి 'దీపం' పథకం వర్తించే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రుద్రమదేవి పొదుపు సంఘం భవన నిర్మాణం కోసం తమ నిధుల నుంచి రూ.2 లక్షలు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు, డబ్ల్యు.ఎస్.డి.ఎస్.ఎస్. ఛైర్మన్ పి.జ్యోజి, హన్మకొండ కె.జి.బి. ఛైర్మన్ కె.టి.కె.హస్తీశ్వరరావు, నాబార్డు ఎ.జి.ఎం. సత్యప్రసాద్, కోఆర్డినేటర్లు ఎస్.యాదగిరి, టి.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.ప్రభాకర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే లక్ష్మయ్య

జనగామ డివిజన్ వార్త

బుధవారం 27, జూన్ 2001




మహిళ పొదుపు సంస్థలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే పొన్నాల తదితరులు.

# రుద్రమ మహిళా సంఘం అభివృద్ధికి సంపూర్ణ సహకారం : కలెక్టర్

జనగామ, జూన్ 26 (ప్రభాతవార్త):జనగామ డివిజన్‌లో కరవు పరిస్థితులు ఉన్నా ఇంత పెద్ద ఎత్తున మహిళలు పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆయన జనగామ పట్టణంలోని పరిణయ గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన రెండవ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తన సర్వీసులో ఇంత పెద్ద ఎత్తున మహిళలు పొదుపు సంఘాన్ని ఏర్పాటు చేసుకొని క్రమ శిక్షణగా నిర్వహించడం చూడలేదని, ఇది తనకెంతో సంతోషం కలిగిస్తుందని అన్నారు. గ్రామాలలో నిరక్షరాస్యత, జనాభా పెరుగుదల లాంటి సమస్యలను పరిష్కరించేందుకు రుద్రమ దేవి సంఘం మహిళలు కృషి చేయాలని కోరారు. ఈ సంఘం అభివృద్ధికి తన సహాయసహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా వచ్చిన ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ సంఘానికి బ్యాంకులు, ఇతర సంస్థలు ఇస్తున్న సహాయం వల్ల ఇక్కడ పాడిపరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందుతుందని, ఒక్క రుద్రమ దేవి పొదుపు సంఘం సభ్యుల ద్వారానే పది వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతాయని, వీటికి అవసరమయ్యే నిలువ సామర్థ్యం స్థానిక చిల్లింగ్ సెంటర్‌లో పెంచాలని సూచించారు. సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవులు, నాబార్డ్ ఎజిఎం సత్యప్రసాద్, కెజిబి చైర్మన్ హస్తీశ్వర్‌రావు, సంస్థ ప్రతినిధులు సుగుణమ్మ, ఆరోగ్యం, సత్యం, యాదగిరి పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
సోమవారం 9 మార్చి 1998 12 పేజీలు ★

# మహిళలు సంఘటితమైతే సాధించనిది లేదు

## ఎమ్మెల్యే రాజారెడ్డి

జనగామ, మార్చి 8 (న్యూస్‌టుడే): సమాజంలో మహిళలు సంఘటితమై పోరాడితే సాధించలేనిది ఏదీ లేదని, దానికి నిదర్శనమే మద్యంపై పోరాటమని జనగామ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సమాజంలోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కొన్ని రాజకీయ పార్టీలు పట్టుదలతో ఉన్నా మరికొన్ని పార్టీలు చిత్తశుద్ధి చూపకపోవడంతో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టలేక పోతున్నారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ అధికారులు, తమ బాధ్యతల నుంచి వైదొలగినందు వల్లనే అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంలా ఉందన్నారు. కేవలం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని గొంతు చించుకుని అరిచే కంటే రాజ్యాంగంలో మార్పు తీసుకువస్తే బాగుంటుందన్నారు. సమాజంలోని స్త్రీ అడుగడుగున దోపిడీకి గురౌతోందన్నారు. పురుషుడు కూలికి వెళితే ఒక ధర చెల్లిస్తుండగా అదే కష్టం మహిళ చేస్తే సమానంగా వేతనం చెల్లించడం లేదన్నారు. మహిళ గర్భవతిగా ఉన్నప్పుడే గర్భంలో ఉన్న శిశువు మగ, ఆడ అనే విషయాన్ని స్కానింగ్ ద్వారా తెలుసుకుని పుట్టకకు ముందే ఆ శిశువును హత్య చేస్తున్నారని, అలా హత్య చేయడం నేరమని చట్టాన్ని రూపొందించినా ప్రయోజనం మాత్రం కానరావడం లేదన్నారు. 'ప్రభుత్వం ఇటీవల డ్వాక్రా గ్రూప్ అంటూ పథకాలు ప్రవేశపెట్టడం వల్ల మహిళల్లో కొంత వరకు చైతన్యం ఏర్పడుతోందన్నారు. అర్ధరాత్రి మాట దేవుడెరుగు ప్రస్తుత పరిస్థితుల్లో పట్టపగలే మహిళలు నిర్భయంగా రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. సభలో పాల్గొన్న 'కేర్' సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ వై.అనురాధా దేవి ప్రసంగిస్తూ మహిళలు కేవలం పొదుపు ఉద్యమాల వరకే పరిమితం కావద్దని, సమాజంలో రోజురోజుకు వస్తున్న మార్పులను కూడా ఆసక్తిగా పరిశీలించాల్సిన అవసరముందన్నారు. స్త్రీ శిశు సంక్షేమం, పోషణ కోసం ఇతర దేశాల నుంచి ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే కంటే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఒక వేదికపై చేర్చి ఆహార పరిశ్రమలు నెలకొల్పాలని 'కేర్' సంస్థ ప్రయత్నిస్తోందన్నారు. మహిళలు స్వయం నిర్ణేతలు కావాలన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది పొదుపు సంఘాలు పుట్టగొడుగుల్లా అవతరిస్తున్నాయని, ఏ సంస్థలో పొదుపు చేస్తే తమ డబ్బుకు రక్షణ ఉంటుందనే విషయం మహిళలే నిర్ణయించుకోవాలన్నారు. జనగామ ఆర్డీఓ జానకిరామారావు మాట్లాడుతూ పొదుపు చేసుకునేందుకు మహిళలకు మంచి అవకాశముందని, ముందుగా స్త్రీలు ఆర్థిక స్వేచ్ఛ పొందాలన్నారు. మహిళలు హక్కుల కోసం పోరాడితే ప్రభుత్వ పరంగా తన సహకార మందిస్తామన్నారు. బహిరంగ సభలో మార్కెట్ ఛైర్మన్ ప్రేమలతారెడ్డి, ఆక్స్‌ఫాం ప్రాజెక్ట్ అధికారి కే.ఆరోఖ్యం, జి.వై.గిరి, ఐజాక్ న్యూటన్, పొదుపు సంఘాల ఏరియా కార్యదర్శులు ఆవుల ప్రమీల, జి.భారతమ్మ, జి.పూర్ణిమ, ఎం.అంజమ్మ, జి.లీలావతి, టి.లక్ష్మణ్, సుంకరి యాదగిరి తదితరులు ప్రసంగించారు.



మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న జనగామ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి, వేదికపై ఆర్డీవో జానకి రామారావు తదితరులు

జనగామ వార్త

2 వరంగల్

9-3-1998


# చట్టాల్లో లొసుగుల వల్లే మహిళలకు ఇక్కట్లు : ఎమ్మెల్యే రాజారెడ్డి

జనగామ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త) : మహిళలు చైతన్యవంతమైతేనే వారి సమస్యలు పరిష్కరింపబడతాయని జనగామ శాసనసభ్యుడు సిహెచ్ రాజారెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళాహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో బలహీన వర్గాల అభివృద్ధి సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళాపొదుపు సంఘాల ఊరేగింపు జరిగిన అనంతర్గం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురవుతున్నారని, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పురుషాధిక్యత వల్ల మహిళాలోకం తమకు చెందాల్సిన కనీస హక్కుల్ని కూడా సాధించుకోలేకపోతోందన్నారు. చట్టాల్లో లొసుగుల వల్ల మహిళలను పురుష సమాజం అట్టడుగున ఉంచే ప్రయత్నంలో ముందుకుపోతోందన్నారు. అయితే పట్టణ ప్రాంతంలో మహిళలు అక్షరాస్యత కారణంగా కొంత వరకు చైతన్య వంతమైనా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అనేక విధాలుగా హింసకు గురవుతున్నారన్నారు. సమాజం ఎంత వేగంగా ముందుకు పోతున్నా వరకట్నచావులు, అత్యాచారాల వల్ల స్త్రీలు అనేక బాధలు పడుతున్నారని ఆయన అన్నారు. స్త్రీని విలాసవస్తువుగా చూసే సంస్కృతి వల్ల వారు అవమానాలకు గురవుతున్నారని ఇందుకు స్త్రీలు చైతన్యవంతమై రాజీలేని పోరాటం చేయాలన్నారు. జనగామ ఆర్డీవో జానకిరామారావు మాట్లాడుతూ స్త్రీలు కుటుంబ పోషణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నందున పొదుపు చేయడం నేర్చుకోవాలన్నారు. సాంఘిక అభివృద్ధి సేవా సంస్థ ఛైర్మన్ జోజి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక గ్రామాల్లో మహిళా పొదుపు సంఘాల్ని ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామన్నారు. హైద్రాబాద్‌లోని కేర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వై.అనురాధాదేవి మాట్లాడుతూ స్త్రీలు కేవలం డబ్బు పొదుపు వంటి కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక రకాల పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఎవరోవస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఏది తమకు రావాలో తెల్సుకుని దానికోసం తామే ముందుకు సాగాలని ఆమె మహిళలకు సూచించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషుడితో సమానంగా అభివృద్ధి చెందుతున్నా ఇంకా అనేక రకాలుగా అన్యాయానికి గురవుతోందన్నారు. ఎల్లలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో నిర్వాహకులు సుంకరియాదగిరి, టి.లక్ష్మణ్, జి.వై.గిరి, బైరగాని వెంకటలక్ష్మి, భారతి, పూర్ణిమ, రేణావతి, ఆరోగ్యం, ఐజాక్‌న్యూటన్, ఆరోగ్యం తదితరులు ప్రసంగించారు. సాంఘిక సాంస్కృతిక అభివృద్ధి సేవాసంఘం జనగామ కళాబృందం ఆధ్వర్యంలో, ఎస్.కె.రాజు తదితరులు మహిళాసమస్యలపై శ్రావ్యమైన పాటలు పాడి అలరింపజేశారు. తొలుత వివిధ మండలాలనుండి విచ్చేసిన సుమారు రెండు వేల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో స్థానిక అంబేద్కర్ నగర్ నుండి నగర పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పన్నీరు సత్యం, ఎస్.శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు వసంత, ఇందిర, స్వాతి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి

వరంగల్

హైదరాబాద్ 8 పేజీలు సోమవారం, మార్చి 9, 1998

# జనగామలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు

న్యూస్‌లైన్

జనగామ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బలహీన వర్గాల అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు ఆదివారం నాడు జనగామ పట్టణంలో జరిగింది. స్థానిక అంబేద్కర్ నగర్ మహిళా పొదుపు సంఘాల కార్యాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి పురవీధుల గుండా కొనసాగి నగర పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సోదరీమణులు, శ్రేయోభిలాషులు, ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ జనాభాలో సగ భాగం మహిళలున్నారు. అనాదిగా అన్ని రంగాల్లో మహిళలను అణగద్రొక్కుతూ, సేవకురాలిగా, వ్యాపారవస్తువులుగా, విలాసవస్తువులుగా చూస్తూ వాడుకుంటున్నారు. పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు మగవారిపై ఆధారపడి బ్రతికేటట్లు చేసి అన్ని పనులు చేయించుకుంటూ అధికారం లేకుండా తరతరాల నుండి పెత్తనం చేస్తున్నారని బలహీనవర్గాల అభివృద్ధి సేవా సంఘం చైర్మన్ పి. జార్జి న్యూస్‌లైన్‌తో అన్నారు.

సాంప్రదాయమైన కట్టుబాట్లు, మతనిబంధనలు మహిళలను బందీలనుగా మారుస్తున్నాయని, కాలక్రమేణా సమాజంలో శాస్త్రం పెరుగుతూ అందరికీ చదువు అవకాశాలు పెరగడంతో మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ముందజలో నడుస్తున్నారు. గ్రామాల్లో మాలతం చదువులేని మహిళలు బంధనాల నుండి బయటకురాలేక పోతున్నారు. దిన దినం స్త్రీలపై అత్యాచారాలు, వరకట్న హత్యలు, అనేక రకాల చిత్రహింసలు పెరుగుతున్నాయి.

మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తామంటున్న పాలకులు అందని ద్రాక్షపండులా ఊరిస్తున్నారు. సమస్యలు తీరాలంటే పుట్టిన ప్రతి ఆడపిల్లకు, మగవారితో ధీటుగా నిర్బంధ విద్యను అందించాలి. వారిని అన్ని విధాల ప్రోత్సహించాలి. నిరక్షరాస్యత మూలంగా సాహిత్య, సాంస్కృతిక, రేడియో, టివి, సినిమాలలో స్త్రీలను అసభ్యకరంగా చిత్రీకరిస్తూ వ్యాపారం చేస్తున్నారు. అందాల పోటీలంటూ, స్త్రీ స్వేచ్ఛ నశించి కీలు

(మిగతా 8వ పేజీలో)

(1వ పేజీ తరువాయి)

బొమ్మలుగా ఆడిస్తున్న నేటి దుస్థితిలో మహిళలు అబలలు కాదు సబలలు అని నిరూపించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగుగోడలు దాటి చైతన్య మూర్తులుగా పురుషాధిక్యతపై రాజీలేని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా వుందని ఆయన వివరించారు.

మహిళలు అన్ని రంగాల్లో [illegible] [illegible] అనే [illegible] జనగామ [illegible] వర్గాల

[illegible] అభివృద్ధి సేవా సంస్థ జనగామ డివిజన్‌లో మహిళా పొదుపు ఉద్యమాన్ని చేపట్టి జనగామ, రఘునాథపల్లి, లింగాలఘనపురం, బచ్చన్నపేట మండలాల్లోని 36 గ్రామాల్లో మహిళా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి నాలుగు వేల మంది సభ్యురాళ్లతో 13 లక్షల రూపాయల పొదుపు చేసి 30 లక్షల రూపాయల టర్నోవర్‌తో 4200 మంది లబ్దిదారులకు [illegible]

[illegible]

జనగామలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు

# మహిళల్లో చైతన్యం

జనగామ, మార్చి 9 (స్టాఫ్ న్యూస్): మహిళలు చైతన్యవంతులైతేనే వారి సమస్యలు పరిష్కారమవుతాయని ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నగర పంచాయితీ కార్యాలయం ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు జరిగిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు ఎల్లలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగం వున్న మహిళలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పురుషాధిక్యత వల్ల మహిళలకు చెందాల్సిన కనీస హక్కుల్ని కూడా సాధించుకోలేకపోతున్నారని, చట్టాల్లో ఉన్న లొసుగుల వల్ల మహిళలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని రాజారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగామ వ్యవసాయ కమిటీ ఛైర్మన్ జి.ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నా ఇంకా అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఆర్డీవో టి.జానకీరామారావు మాట్లాడుతూ స్త్రీల కుటుంబ పోషణలో ప్రముఖపాత్ర వహిస్తున్నందున పొదుపు చేయడం నేర్చుకోవాలన్నారు. ఈ సభలో ఇంకా సాంఘిక అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పి.జోడి, హైదరాబాద్‌లోని శేర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వై.అమరాధాదేవి, నిర్వాహకురాలు జి.వై.గిరి, టి.లక్ష్మణ్, సుంకరి యాదగిరి, టి.వెంకటలక్ష్మి, భారతి, పూర్ణిమ, రేణావతి, ఆరోగ్యం, బ్లాక్ మ్యాటస్ తదితరులు ప్రసంగించారు. మొదట వివిధ మండలాల నుంచి వచ్చిన సుమారు రెండువేల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో స్థానిక అంబేద్కర్ నగర్ నుంచి నగర పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పన్నీరు సత్యం, ఎస్.శ్రీనివాస్, సూపర్‌వైజర్లు వసంత, ఇందిర, స్వాతి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
వరంగల్
సోమవారం 9 మార్చి 1998
12 పేజీలు ★

## మహిళలు సంఘటితమైతే సాధించనిది లేదు

### ఎమ్మెల్యే రాజారెడ్డి

జనగామ, మార్చి 8 (న్యూస్‌టుడే): సమాజంలో మహిళలు సంఘటితమై పోరాడితే సాధించలేనిది ఏది లేదని, దానికి నిదర్శనమే మద్యంపై పోరాటమని జనగామ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం నగరపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. సమాజంలోని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కొన్ని రాజకీయ పార్టీలు పట్టుదలతో ఉన్నా మరికొన్ని పార్టీలు చిత్తశుద్ధి చూపకపోవడంతో పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టలేక పోతున్నారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వ అధికారులు, తమ బాధ్యతల నుంచి వైదొలగినందు వల్లనే అభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంలా ఉందన్నారు. కేవలం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని గొంతు చించుకుని అరిచే కంటే రాజ్యాంగంలో మార్పు తీసుకువస్తే బాగుంటుందన్నారు. సమాజంలోని స్త్రీ అడుగడుగున దోపిడీకి గురౌతోందన్నారు. పురుషుడు కూలికి వెళితే ఒక ధర చెల్లిస్తుండగా అదే కష్టం మహిళ చేస్తే సమానంగా వేతనం చెల్లించడం లేదన్నారు. మహిళ గర్భవతిగా ఉన్నప్పుడే గర్భంలో ఉన్న శిశువు మగ, ఆడ అనే విషయాన్ని స్కానింగ్ ద్వారా తెలుసుకుని పుట్టుకకు ముందే ఆ శిశువును హత్య చేస్తున్నారని, అలా హత్య చేయడం నేరమని చట్టాన్ని రూపొందించినా ప్రయోజనం మాత్రం కానరావడం లేదన్నారు. ప్రభుత్వం ఇటీవల డ్వాక్రా గ్రూప్ అంటూ పథకాలు ప్రవేశపెట్టడం వల్ల మహిళల్లో కొంత వరకు చైతన్యం ఏర్పడుతోందన్నారు. అర్ధరాత్రి మాట దేవుడెరుగు ప్రస్తుత పరిస్థితుల్లో పట్టపగలే మహిళలు నిర్భయంగా రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. సభలో పాల్గొన్న 'కేర్' సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ వై.అనురాధాదేవి ప్రసంగిస్తూ మహిళలు కేవలం పొదుపు ఉద్యమాల వరకే పరిమితం కావద్దని, సమాజంలో రోజురోజుకు వస్తున్న మార్పులను కూడా ఆసక్తిగా పరిశీలించాల్సిన అవసరముందన్నారు. స్త్రీ శిశు సంక్షేమం, పోషణ కోసం ఇతర దేశాల నుంచి ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే కంటే గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను ఒక వేదికపై చేర్చి ఆహార పరిశ్రమలు నెలకొల్పాలని 'కేర్' సంస్థ ప్రయత్నిస్తోందన్నారు. మహిళలు స్వయం నిర్ణేతలు కావాలన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది పొదుపు సంఘాలు పుట్టగొడుగుల్లా అవతరిస్తున్నాయని, ఏ సంస్థలో పొదుపు చేస్తే తమ డబ్బుకు రక్షణ ఉంటుందనే విషయం మహిళలే నిర్ణయించుకోవాలన్నారు. జనగామ ఆర్డీఓ జానకిరామారావు మాట్లాడుతూ పొదుపు చేసుకునేందుకు మహిళలకు మంచి అవకాశముందని, ముందుగా స్త్రీలు ఆర్థిక స్వేచ్ఛ పొందాలన్నారు. మహిళలు హక్కుల కోసం పోరాడితే ప్రభుత్వ పరంగా తన సహకార మందిస్తామన్నారు. బహిరంగ సభలో మార్కెట్ చైర్మన్ ప్రేమలతారెడ్డి, ఆక్స్‌ఫాం ప్రాజెక్ట్ అధికారి కె.ఆరోగ్యం, జి.వై.గిరి, ఐజాక్ న్యూటన్, పొదుపు సంఘాల ఏరియా కార్యదర్శులు ఆవుల ప్రమీల, జి.భారతమ్మ, జి.పూర్ణిమ, ఎం.అంజమ్మ, జి.లీలావతి, టి.లక్ష్మణ్, సుంకరి యాదగిరి తదితరులు ప్రసంగించారు.



మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న జనగామ ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి, వేదికపై ఆర్డీవో జానకి రామారావు తదితరులు

ఆంధ్రభూమి
వరంగల్
హైదరాబాద్ 8 పేజీలు సోమవారం, మార్చి 9, 1998

# జనగామలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు

న్యూస్‌లైన్‌

జనగామ, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బలహీన వర్గాల అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు ఆదివారం నాడు జనగామ పట్టణంలో జరిగింది. స్థానిక అంబేడ్కర్ నగర్ మహిళా పొదుపు సంఘాల కార్యాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి పురవీధులగుండా కొనసాగి నగర పంచాయతి కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సౌదరీమణులు, శ్రేయోభిలాషులు, ఇతరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచ జనాభాలో సగ భాగం మహిళలున్నారు. అనాదిగా అన్ని రంగాల్లో మహిళలను అణగద్రొక్కుతూ, సేవకురాలిగా, వ్యాపారవస్తువులుగా, విలాసవస్తువులుగా వాడుకుంటున్నారు. పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు మగవారి పై ఆధారపడి బ్రతికేటట్లు చేసి అన్ని పనులు చేయించుకుంటూ అధికారం లేకుండా తరతరాల నుండి పెత్తనం చేస్తున్నారని బలహీనవర్గాల అభివృద్ధి సేవా సంఘం చైర్మన్ పి. జోజి న్యూస్‌లైన్‌తో అన్నారు.

సాంప్రదాయములు, కట్టుబాట్లు, మతనిబంధనలు మహిళలను బందీలనుగామారిరుస్తున్నాయని, కాలక్రమేణా సమాజంలో శాస్త్ర పెరుగుతూ అందరికీ చదువు అవకాశాలు పెరగడంతో మహిళలు అన్ని రంగాల్లో సమానంగా ముందజలో పయనిస్తున్నారు. గ్రామాల్లో మాత్రం చదువులేని మహిళలు బంధనాల నుండి బయటకురాలేక పోతున్నారు. దిన దినం స్త్రీలపై అత్యాచారాలు, వరకట్న హత్యలు, అనేక రకాల హింసలు పెరుగుతున్నాయి. మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పిస్తామంటున్న పాలకులు అందని ద్రాక్షపండులా ఊరిస్తున్నారు. సమస్యలు తీరాలంటే పుట్టిన ప్రతి ఆడపిల్లకు, మగవారితో ధీటుగా నిర్బంధ విద్యను అందించాలి. వారిని అన్ని విధాల ప్రోత్సహించాలి. నిరక్షరాస్యత మూలంగా సాహిత్య, సాంస్కృతిక, రేడియో, టివి, సినిమాల్లో స్త్రీలను అసభ్యకరంగా చిత్రీకరిస్తూ వ్యాపారం చేస్తున్నారు. అందాల పోటీలంటూ, స్త్రీ స్వేచ్ఛను నశించి కీలు

(మిగతా 8వ పేజీలో)

(1వ పేజీ తరువాయి)

బొమ్మలుగా ఆడిస్తున్న నేటి దుస్థితిలో మహిళలు అబలలు కాదు సబలలు అని నిరూపించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగుగోడలు దాటి చైతన్య మూర్తులుగా పురుషాధిక్యతపై రాజీలేని పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా వుందని ఆయన వివరించారు.

అభివృద్ధి సేవా సంస్థ జనగామ డివిజన్‌లో మహిళా పొదుపు ఉద్యమాన్ని చేపట్టి జనగామ, రఘునాథపల్లి, లింగాలఘనపురం, బచ్చన్నపేట మండలాల్లోని 36 గ్రామాల్లో మహిళా పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి నాలుగు వేల మంది సభ్యురాళ్లతో 13 లక్షల రూపాయల పొదుపు చేసి 10 లక్షల రూపాయల టర్నోవర్‌తో 4200 మంది లబ్ధిదారులకు

జనగామలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు

జనగామ వార్త

2 వరంగల్

# చట్టాల్లో లొసుగుల వల్లే మహిళలకు ఇక్కట్లు : ఎమ్మెల్యే రాజారెడ్డి

జనగామ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త) : మహిళలు చైతన్యవంతమైతేనే వారి సమస్యలు పరిష్కరింపబడతాయని జనగామ శాసనసభ్యుడు సిహెచ్ రాజారెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళాహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో బలహీన వర్గాల అభివృద్ధి సేవాసంస్థ ఆధ్వర్యంలో మహిళాపొదుపు సంఘాల ఊరేగింపు జరిగిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అన్ని రంగాల్లో అణిచివేతకు గురవుతున్నారని, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛ లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పురుషాధిక్యత వల్ల మహిళాలోకం తమకు చెందాల్సిన కనీస హక్కుల్ని కూడా సాధించుకోలేకపోతోందన్నారు. చట్టాల్లో లొసుగుల వల్ల మహిళలను పురుష సమాజం అట్టడుగున ఉంచే ప్రయత్నంలో ముందుకుపోతోందన్నారు. అయితే పట్టణ ప్రాంతంలో మహిళలు అక్షరాస్యత కారణంగా కొంత వరకు చైతన్య వంతమైనా గ్రామీణప్రాంతాల్లో మహిళలు అనేక విధాలుగా హింసకు గురవుతున్నారన్నారు. సమాజం ఎంత వేగంగా ముందుకు పోతున్నా వరకట్నచావులు, అత్యాచారాల వల్ల స్త్రీలు అనేక బాధలు పడుతున్నారని ఆయన అన్నారు. స్త్రీని విలాస వస్తువుగా చూసే సంస్కృతి వల్ల వారు అవమానాలకు గురవుతున్నారని ఇందుకు స్త్రీలు చైతన్యవంతమై రాజీలేని పోరాటం చేయాలన్నారు. జనగామ ఆర్డీవో జానకిరామారావు మాట్లాడుతూ స్త్రీలు కుటుంబ పోషణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నందున పొదుపు చేయడం నేర్చుకోవాలన్నారు. సాంఘిక అభివృద్ధి సేవా సంస్థ ఛైర్మన్ జోజి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో అనేక గ్రామాల్లో మహిళా పొదుపు సంఘాల్ని ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నామన్నారు. హైద్రాబాద్‌లోని కేర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వై.అనురాధాదేవి మాట్లాడుతూ స్త్రీలు కేవలం డబ్బు పొదుపు వంటి కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక రకాల పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. ఎవరోవస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఏది తమకు రావాలో తెల్సుకుని దానికోసం తామే ముందుకు సాగాలని ఆమె మహిళలకు సూచించారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషుడితో సమానంగా అభివృద్ధి చెందుతున్నా ఇంకా అనేక రకాలుగా అన్యాయానికి గురవుతోందన్నారు. ఎల్లలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సభలో నిర్వాహకులు సుంకరియాదగిరి, టి.లక్ష్మణ్, జి.వై.గిరి, బైరగాని వెంకటలక్ష్మి, భారతి, పూర్ణిమ, రేణావతి, ఆరోగ్యం, ఐజాక్‌న్యూటన్, ఆరోగ్యం తదితరులు ప్రసంగించారు. సాంఘిక సాంస్కృతిక అభివృద్ధి సేవాసంఘం జనగామ కళాబృందం ఆధ్వర్యంలో, ఎస్.కె.రాజు తదితరులు మహిళాసమస్యలపై శ్రావ్యమైన పాటలు పాడి అలరింపజేశారు. తొలుత వివిధ మండలాలనుండి విచ్చేసిన సుమారు రెండు వేల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో స్థానిక అంబేద్కర్ నగర్ నుండి నగర పంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో పన్నీరు సత్యం, ఎస్.శ్రీనివాస్, బొట్ల శ్రీనివాస్, సూపర్‌వైజర్లు వసంత, ఇందిర, స్వాతి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి వరంగల్

గల్ . 10.3.1998 మంగళవారం 8

# మహిళల్లో చైతన్యం

జనగామ, మార్చి 9 (స్టాఫ్‌న్యూస్): మహిళలు చైతన్యవంతులైతేనే వారి సమస్యలు పరిష్కార మవుతాయని ఎమ్మెల్యే సి.హెచ్.రాజారెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక నగర పంచాయితీ కార్యాలయం ఆధ్వర్యంలో మహిళా పొదుపు సంఘాల ఊరేగింపు జరిగిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు ఎల్లలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగం వున్న మహిళలు అన్ని రంగాల్లో అణచివేతకు గురవుతున్నారని, రాజకీయ, ఆర్థిక స్వేచ్ఛలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. పురుషాధిక్యత వల్ల మహిళలకు చెందాల్సిన కనీస హక్కుల్ని కూడా సాధించుకోలేకపోతున్నారని, చట్టాల్లో ఉన్న లొసుగుల వల్ల మహిళలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని రాజారెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జనగామ వ్యవసాయ కమిటీ చైర్మన్ జి.ప్రేమలతా రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా అభివృద్ధి చెందుతున్నా ఇంకా అనేక రకాలుగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఆర్డీవో టి.జానకీ రామారావు మాట్లాడుతూ స్త్రీల కుటుంబ పోషణలో ప్రముఖపాత్ర వహిస్తున్నందున పొదుపు చేయడం నేర్చుకోవాలన్నారు. ఈ సభలో ఇంకా సాంఘిక అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ పి.డోజ, హైదరాబాద్‌లోని కేర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి వై.అమరాధాదేవి, నిర్వాహకురాలు జి.వై.గిరి, టి.లక్ష్మణ్, సుంకరి యాదగిరి, బి.వెంకటలక్ష్మి, భారతి, పూర్ణిమ, రేణావతి, ఆరోగ్యం, ఐజాక్ మ్యాటవ్ తదితరులు ప్రసంగించారు. మొదట వివిధ మండలాల నుంచి వచ్చిన సుమారు రెండువేల మంది మహిళా పొదుపు సంఘాల సభ్యులతో స్థానిక అంబేద్కర్ నగర్ నుంచి నగర పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో వస్తీరు సత్యం, ఎస్.శ్రీనివాస్, సూపర్‌వైజర్లు వసంత, ఇందిర, స్వాతి, కవిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

సోమవారం 10, డిసెంబర్ 2001

12 పేజీలు



# వెలుగు పథకం 'రుద్రమదేవి'కి అందేలా కృషి : డి.ఆర్.డి.ఎ పి.డి

జనగామ, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) : ప్రభుత్వం వెలుగు పథకం కింద బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టనుందని ఈ కార్యక్రమాన్ని రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘానికి అందేలా చర్యలు తీసుకుంటామని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ చిరంజీవులు అన్నారు. శనివారం జనగామ పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రంలో రుద్రమదేవి మహిళా పొదుపు సంస్థ, కాకతీయ గ్రామీణ బ్యాంక్ లింకేజీ ప్రోగ్రాం కింద మహిళలకు రూ.16,59000 వేల రూపాయలను 188 మందికి కె.జి.బి చైర్మన్ జగన్‌మొహన్, రుద్రమాదేవి నంస్థ చైర్మన్ చిర్ర సుగుణమ్మలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ రుద్రమాదేవి మహిళా పొదుపు సంఘానికి సొంత భవనం నిర్మించుకునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాబార్డు ఎ.జి.ఎం సత్యప్రసాద్ మాట్లాడుతూ రుద్రమాదేవి మహిళా సంఘం సభ్యులు అప్పు తీసుకుని తిరిగి సకాలంలో చెల్లించాలని అలాంటి నమయంలోనే బ్యాంక్‌లు తమ సంస్థలకు అప్పులివ్వడానికి ముందుకు వస్తాయని అన్నారు. ప్రతి సభ్యురాలు అప్పు, పొదుపులే కాకుండా చదువు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. సంతకం పెట్టడం నేర్చుకోగానే చదువుకున్నట్లు కాదని పుస్తకాలు రాయడం నేర్చుకోవాలని అలాంటప్పుడే తమ సంస్థ అభివృద్ధి చెందుతుందని సూచించారు. రుద్రమదేవి సంస్థ సభ్యురాలు, పసరమడ్ల గ్రామానికి చెందిన చిర్రు చందమ్మ మరణించినందుకు గాను డ్రాస్ కార్యక్రమంలో భాగంగా ఆమె కుటుంబానికి ఈ సందర్భంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో న్యూ ఇండియా ఇన్స్‌రెన్స్ వారికి 284 పాడి గెదెల ఇన్సూరెన్స్ కింద రూ. 1,36,320ల చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కంపెనీ నుండి గతంలో చనిపోయిన 5 పాడిగెదెలకు గాను రూ. 50 వేల ఇన్సురెన్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా డైరీ డెవలప్ మెంట్ డి.డి రామానుజాచార్యులు మాట్లాడుతూ విజయడైరి నుండి ఉత్పత్తులను కూడా రుద్రమదేవి సంస్థకు ఇప్పిస్తామని వారు ఒక సూపర్ బజారు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కరుణాకర్‌రాజు, మద్రి పాపిరెడ్డి, గోపాల్ రెడ్డి, డైరి మేనేజర్ రవింద్రబాబు, కె.జి.బి మేనేజర్ మహేందర్ రెడ్డి, అప్పారావు, నుంకరి యాదగిరి పాల్గొన్నారు.